# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం 13 ఏప్రిల్ 2024

తెలంగాణ ప్రాంతీయం

పేజీలు : 08


# మద్యం పట్టివేత

**ఇరువురిపై కేసు నమోదు. అక్రమంగా మద్యం తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇల్లంతకుంట ఎస్సై రాజకుమార్.**



**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** ఇల్లంతకుంట మండల పరిధిలోని వాగొడ్డు రామన్నపల్లి గ్రామ శివారులో ఇల్లంతకుంట పోలీసులు హుజురాబాద్ సబ్ డివిజన్ స్పెషల్ టీం నిర్వహించిన వాహన తనిఖీల్లో నడికూడ మండలం వెంకటేశ్వర పల్లె గ్రామానికి చెందిన చిప్ప మనోజ్ కుమార్ అనే వ్యక్తి అక్రమంగా తరలిస్తున్న 5020 రూపాయల విలువైన 11 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఇల్లతకుంట ఎస్ఐ రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మండలంలోని మల్యాల గ్రామ శివారులో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించగా మల్రిపల్లి గూడెం కు చెందిన కుసుంబ రమేష్ అనే వ్యక్తి అక్రమంగా 9700 విలువైన దాదాపు 23 లీటర్ల మద్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా అతడిని పట్టుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా మద్యాన్ని సరఫరా చేసిన అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మండలంలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు. ఈ తనిఖీలలో ఇల్లంతకుంట పోలీసులతోపాటు హుజరాబాద్ సబ్ డివిజన్ పోలీసులు పాల్గొన్నారు.

బంగారు మైసమ్మను దర్శించుకున్న

## సీనియర్ నాయకులు




వివరాలు 2లో


సీతనగరంలో అటకెక్కిన

# పారిశుద్ధ్యం

## - పట్టించుకునే నాధుడు కరువు....

- పట్టించుకోని గ్రామపంచాయతీ సిబ్బంది
- దుర్గంధంతో అవస్థలు పడుతున్న ఎస్సీ కాలనీవాసులు
- పారిశుద్ధ్య పర్యవేక్షణపై శ్రద్ధ చూపని అధికారులు







మునగాల,ఏప్రిల్ 12 (నినాదం న్యూస్): మునగాల మండల పరిధిలోని సీతనగరం గ్రామపంచాయతీ 4వ వార్డు ఎస్సీ కాలనీలో డ్రైనేజీ కాలువలు చెత్తాచెదారం, మలవిసర్జన విసర్జన వ్యర్థాలతో పూర్తిగా నిండిపోయి దుర్గంధం వెదజల్లుతున్న గ్రామపంచాయతీ కార్యదర్శి గాని, పారిశుద్ధ్య సిబ్బంది కానీ, అధికారులు కానీ డ్రైనేజీ కాలవలను శుభ్రపరచకపోవ డంతో ఎస్సీ కాలనీవాసులు తీవ్రస్థాయిలో అసౌకర్యానికి గురవుతూ, దుర్గంధంలోనే ముక్కులు మూసుకొని కాలం వెల్లదీస్తున్నారు. పూర్తి వివరాల్లోకెళ్తే

ఒక చిన్న గ్రామపంచాయతీ అయిన సీతానగరం ఎస్సీ కాలనీలో రోజుల తరబడి డ్రైనేజీ కాలవలను శుభ్రపరచకపోవడంతో కాలువలు చెత్తాచెదారం, ఈగలు దోమలతో పాటు, పిల్లల బహిరంగ మలవిసర్జన వ్యర్థాలతో పూర్తిగా కాలువలు నిండిపోయి దర్శనమిస్తున్నాయి. కాలనీవాసులు పలుమార్లు గ్రామపంచాయతీకి, కార్యదర్శికి, పారిశుద్ధ్య సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లిన ఎటువంటి చర్యలు తీసుకోకుండా, నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు.

డ్రైనేజీ కాలువల దుర్గంధం, దోమలు ఈగల వల్ల ప్రమాదకరమైన అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని సత్వరమే డ్రైనేజీ కాలువలను శుభ్రపరచి అంటువ్యాధులు ప్రబలకుండా సత్వర చర్యలు గైకొనాలని కాలనీవాసులు కోరుతున్నారు. గ్రామపంచాయతీలలో సర్పంచుల పదవీకాలం ముగిసిన తర్వాత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికారి సైతం గ్రామంలోని పారిశుధ్య నిర్వహణ, పారిశుద్ధ్య పర్యవేక్షణ పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం....

గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య పర్యవేక్షణ, శుభ్రపరచుట కొరకు ఏర్పాటుచేసిన పారిశుద్ధ్య సిబ్బంది ఏం చేస్తున్నారని కాలనీవాసలు ప్రశ్నిస్తున్నారు...? ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చే వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు... సమస్యల ఉన్నప్పుడు మాత్రం పట్టించుకోవడంలేదని.... ఎస్సీ కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దయచేసి ఇప్పటికైనా నాలుగో వార్డులో డ్రైనేజీ కాలువలను ప్రక్షాళన గావించి, బహిరంగ మలవిసర్జన నిరోధక చర్యలు చేపట్టాలని, బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి విధి నిర్వహణలో సమయపాలన పాటించడం లేదని, కనీసం పారిశుద్ధ్య సిబ్బందికి రోజువారి పనులు అప్పగించడం లేదని... విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న కార్యదర్శి పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# శ్రీరామ నవమి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## ఫలకనుమా ఇన్స్పెక్టర్ ఆది రెడ్డి



**మహేశ్వరం, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** ఈ నెల 17వ తేదీన శ్రీరామ నవమి పండుగ సందర్భంగా జంగంమ్మెట్ ప్రాంతంలో ఫలకనుమా పోలీస్ ఇన్స్పెక్టర్ ఆది రెడ్డి జంగంమ్మెట్ మార్కెట్ మరియు రవీందర్ నాయక్ నగర్ కాలనీ హనుమాన్ టెంపుల్ పర్యటించారు. శ్రీరామ నవమి ఆర్గనైజింగ్ కమిటీ సభ్యలకు కలసి శ్రీరామ నవమి కార్యక్రమం విషయలు తెలుసుకున్నారు ప్రశాంతమైన వాతావరణం తో పాటు భక్తీ శ్రద్ధలతో జరుపుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు రవీందర్ నాయక్ నగర్ కాలనీ ప్రెసిడెంట్. ఏ. కృష్ణ నాయక్ మరియు శ్రీను రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కనపర్తిలో పేకాట స్థావరంపై

# పోలీసుల మెరుపు దాడి

**పేకాటరాయుళ్ల పై కేసు నమోదు చేసిన వీణవంక పోలీసులు.**



**వీణవంక, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):**వీణవంక మండలం కనపర్తి గ్రామ శివారులో శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు కనపర్తి గ్రామంలోని మేకల నారాయణరెడ్డి వ్యవసాయ భూమిలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం రాగా వీణవంక ఎస్సై తోట తిరుపతి తన సిబ్బంది తో కలిసి పేకాట ఆడుతున్న స్థలానికి వెళ్ళగా అక్కడ పేకాట ఆడుతున్న వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తోట తిరుపతి తెలిపారు. పేకాట ఆడుతున్న అటుకుల మహేందర్, ఉయ్యాల బిక్షపతి, అడిగొప్పుల మల్లేశం, బూర్తుల ప్రకాష్, యాలం రమణారెడ్డి, మెడగొని తిరుపతి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, నల్ల కోమల్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి, పర్లపెల్లి తిరుపతి ఉయ్యాల శ్రీనివాస్ లను పట్టుకొని వారి వద్ద నుండి 49,760 రూపాయలు 52 పేక ముక్కలు స్వాధీన పరచుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ చట్ట వ్యతిరేక పనులు ఎవరు చేసినా కేసులు నమోదు చేస్తామని పేకాట ఆడటం వల్ల కుటుంబాలు రోడ్డున పడతాయని ఇలాంటి వాటికి దూరంగా ఉండాలని ఆయన తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు.



**భీమదేవరపల్లి ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో గురువారం రోజు రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండలంలోని కొత్తపెల్లి ముస్లింలు వేడుకలు నిర్వహించుకున్నారు. మత పెద్దలు ప్రార్థనలు చేశారు. కొత్తపల్లి గ్రామంలో జరిగిన ఈ వేడుకలలో యం డి. రషీద్ సేరికల్చర్ ఆఫీసర్, హుజురాబాద్ డివిజన్, రియాజుద్దీన్, రఫీ టీచర్, స్టాలిన్ బేగ్ టీచర్, నిజాముద్దీన్, ఫయాజ్, అఫ్సర్ బేగ్,యాకూబ్ పాషా, అహ్మద్ పాషా, సిరాజ్, ఆరీఫ్,అఫీజ్, ఆటో యాకూబ్, మొలీల్ సాబ్ సాదిక్, ఖాజామియా, అయేషా సిద్ధిక్వి, అజాహరుద్దీన్ తదితరులు ఈద్గా కొత్తపల్లి లో రంజాన్ పండుగను సుఖసంతోషాలతో, ప్రేమానురాగాలతో, అలై భళాయి తో పండుగ చేసుకోవడం జరిగినది.

## మునగాలలో రైతు సంఘం
# ఆవిర్భావ దినోత్సవం



**మునగాల ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** ఎఐకెఎస్ 89వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వ ర్యంలో మునగాల మండల కేంద్రంలో సంఘం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవరం వెంకటరెడ్డి మాట్లాడుతూ.. దున్నేవాడికే భూమి, ఆంగ్లేయులులు భారతదేశాన్ని విడిచి వెళ్లాలనే నినాదంతో 1936 ఏప్రిల్ 11న స్వాతంత్రోద్యమంలో భాగంగా అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) ఏర్పడిందని అన్నారు.దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార కోసం పోరాటాలు చేసేది ఏఐకేఎస్ మాత్రమేనని 1936 ఏప్రిల్ 11న వలస పాలనకు భూస్వామ్య పీడనకు వడ్డీ వ్యాపారుల దోపిడీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున రైతుల పోరాటం సంఘటిత పరిచే క్రమంలో ఉత్తర ప్రదేశ్ లక్నో వేదికగా అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భవించిందన్నారు ఈ కార్యక్రమంలో గడ్డం వినోద్, కిన్నెర వెంకన్న, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, సిరికొండ యాదగిరి, పాల బిందెల చిరంజీవి, సిరికొండ సురేష్, సిరికొండ వెంకటేశ్వర్లు, దాసరి అంజయ్య, తురక గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాడి చెట్టు పైనుండి పడి వ్యక్తి మృతి



**భీమదేవరపల్లి ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** ప్రమాదవశాత్తు తాడి చెట్టు పై నుంచి పడి ఓ వ్యక్తి మృతి చెందిన విషాద ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో శు క్రవారం చోటు చేసుకుంది. ఇదే గ్రామానికి చెందిన కాసగోని బాలాజీ (63) తాటిచెట్టుపై నుండి కాలుజారి కిందపడడంతో తీవ్ర రక్తస్రావం రావడంతో స్థానికులు 108 లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## ఇసుక కోసం ఆర్థిక సాయాన్ని అందించిన ఉప్పల వెంకటేష్





**మహేశ్వరం, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్)** ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ సహకారంతో కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామం మరియు మార్చాల గ్రామాలలో పూర్తి మొత్తం లో ఉప్పల వెంకటేష్ సహకారంతో ఇంటి నిర్మాణాలు జరుగుచున్నాయి.అందులో భాగంగా ఈరోజు కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామానికి చెందిన పెరుమాండ్ల నీలమ్మ - వెంకటేష్ ఇంటి నిర్మాణం కొరకు రెండు ట్రాక్టర్స్ ఇసుకకు ఆర్థిక సహాయాన్ని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దారమోని గణేష్ అందించడం జరిగింది.అదేవిధంగా కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన శానమోని కృష్ణయ్య ఇంటి నిర్మాణం కొరకు రెండు ట్రాక్టర్స్ ఇసుకకు ఆర్థిక సహాయాన్ని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుండి గ్రామ నాయకుల ద్వారా దారమోని గణేష్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు భారత జాగృతి నాయకుడు దారమోని గణేష్, పంజుగుల మరియు మార్చాల గ్రామానికి చెందిన నాయకులు ఎంపిటిసి సంతోష మల్లేష్, మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య, అభిమానులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మను దర్శించుకున్న సీనియర్ నాయకులు



**మహేశ్వరం, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వ రం నియోజకవర్గం బాలాపూర్ మండలం కుర్మల్ గూడా గ్రామం లో శ్రీ శ్రీశ్రీ బంగారు మైసమ్మ దేవాలయాన్ని సందర్శించారు. సందర్భంగా ఆయన స్నేహితులు పార్టీ శ్రేణులు సభ్యుల మధ్య ఆలయంలో అభి షేకం ప్రత్యేక పూజలు మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎల్లప్పుడు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండు నాయక్ తెలిపారు. అమ్మవారి ఆశీర్వా దంతో నియోజకవర్గం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశంతో దినదిన అభివృద్ధి చెందాలన్నారు. ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత చింతన అలవర్చుకోవాలని దైవ మార్గంలో ని సన్మార్గం ఉంటుందని లోక కల్యాణం కోసం నిర్వహించిన అమ్మవారి పాలాభిషేకం ప్రత్యేక పూజలు రాష్ట్ర ప్రజలను కాపాడుతుందని తెలిపారు. అమ్మవారి ఆశీర్వాదంతో గెలుపు సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలి పారు. మహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలన్నారు. అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటుందన్నారు ఆలయ అభివృద్ధి భక్తుల సహకారంతో అభివృద్ధి చెందుతుందన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో నిత్యం పూజ పునస్కారాలు జరుగుతునే ఉంటుందన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో దూరాలోచన కు దూరంగా ఉండి నిత్య జీవితంలో ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని భగవంతుని చేరువ కావాలని, భక్తులు భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరా రు. ఆలయ ఆవరణలో భక్తులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు ఏర్పరుచుకోవాలని పేర్కొ న్నారు. అనంతరం స్థానిక భక్తులు ప్రత్యేక వారికి ఆహ్వానం పలుకుతూ వేదమంత్రోచ్చార ణలతో పూలమాలలు వేసి శాలువతో సత్కరిం చారు. కార్యక్రమంలో అభిమా నులు సభ్యులు యువకులు పెద్దలు భక్తులు ప్రధానార్చకులు స్వామి, రమేష్ పాండే, ఆలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# నేడు అన్ని మండలాల్లో సమావేశాలు విజయవంతం చేయాలి



**మహేశ్వరం, ఏప్రిల్ 12 (నినాదం న్యూస్)** నేడు అన్ని మండలాల్లో నియోజకవర్గంలో పార్టీ నాయకులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయ ణరెడ్డి అన్నారు శుక్రవారం విలేకరుల సమా వేశంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ఈ సందర్భంగా నేడు కల్వకుర్తి నియోజకవర్గం లోని అన్నీ మండలాల లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవి కార్నర్ మీటింగులు దిగ్విజయం చేయగలరు అని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి అన్నీ గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమా న్ని దిగ్విజ్యం చేయగలరు అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కోరారు.కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధికార ప్రతి నిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాటా నర్సింహా ముదిరాజ్, మం డల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సభవత్ బిచ్య నాయక్, గూడూరు భాస్కర్ రెడ్డి, యాదగిరి రెడ్డి, వేణు పంతులు, రామకృష్ణ, జహంగీర్ అలీ, అసిఫ్ అలీ, శ్రీని వాస్ రెడ్డి, శేఖర్ గౌడ్, అశోక్, బిక్షపతి, అస్గర్ అలీ, ఆనంద్ కార్యకర్తలు సీనియర్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.